శ్రీ వాదిపూర సహపల్లోర్లిర శతకము

SL No 505

13466

ఓం 3.

శ్రీ వెంకట నరసింహ యోగీశ్వరగురవే

పరబ్రహ్మణేనమః.

శ్రీహరిహర

పశుపతీశ్వరశతకము

(౧)

గ్రంథకర్త.

మైనముపాటి శివనారాయణ మూర్తి.

నరసరావుపేట రామకృష్ణ ముద్రాక్షరశాల యందు

ముద్రింపబడియె.

1940

విజ్ఞప్తి.

—:o:—

మహాశయులారా! భారతీయ సోదరులారా !!

ఈ ప్రమాదినామ సంవత్సర మార్గశిర బ ౧౩ లు ఆదివారం (7–1–1940) న మద్గురు ఆశ్రమము దర్శించు ఉత్సాహమున ఇక్కుర్తి గిరిజని తిలకించి ఆపర్వతశిఖరమున వేంచేసియున్న శ్రీ రామలింగేశ్వర స్వామివారిని సేవించి ఆరాత్రియు మఱురోజు ఆ పరమేశ్వరు సన్నిధానమున నివసించితి. సోమవారం తెల్లవాఱుఝామున నాలో నాకు యీ చిన్న శతకము వ్రాయు సంకల్పము గలిగి ప్రారంభించి నా శక్తి కొలది వ్రాసితి.

దరిమిలా నరసరావుపేటలో మద్గురుభక్తులగు మ॥ రా॥ శ్రీ ముప్పాళ్ళ శ్రీనివాసరావు, గడ్డం కోటయ్యగార్లు మీరు యేమి వ్రాయుచున్నారని ప్రశ్నించ చదివి వినిపించితి. వారానందమొంది అచ్చు వేయించవలసినదిగా కోరిన వారలకోర్కె నెరవేర్ప వెంటనే అచ్చు వేయించితి. యిందు బహులోపములుండవచ్చును. చదువరులందరును ఆ లోపములనుమాత్రమే యెన్నక అర్థమును గ్రహించి సన్నాదింపఁ జేయఁ బ్రార్థించెద. మఱియు నాయందనుగ్రహముంచి తమకుతోచిన లోపములు నాకు తెలియ జేసిన ద్వితీయ ముద్రణమున సవరించు కొనియెద.

ఈ శతకము వ్రాయుటలో నాకు యెక్కువసలహానిచ్చి తోడ్పడిన బ్ర॥ శ్రీ॥ సోమరాజు రామచంద్రయ్యగారికి అనేక నమస్కారములర్పించుచున్నాను.

ఇట్లు సర్వజన విధేయుడు,
మైనముపాటి శివనారాయణ మూర్తి.

ఓం 3.

శ్రీ వెంకట నరసింహ యోగీశ్వర గురు
పరబ్రహ్మణేనమః.

శ్రీ హరిహర

పశుపతీశ్వర శతకము

సీ॥ శ్రీగణనాథుని స్థిరభక్తి సేవించి భారతీదేవిని ప్రస్తుతించి
వ్యాస పరాశర వాల్మీకి శుక భరద్వాజుడాదిగ ఋషివరుల గొలచి
భాస్కరు సన్నయభట్టు పోతన కాళిదాసాది కవుల ప్రార్థన మొనర్చి
వసుధాస్తలంబున నరలు సత్కవులకు వందన శతములు వాంఛ జేసి
గీ॥ నాదు గురుడైన విప్రరాట్ నరసయోగి। పాదములుగొల్చి భక్తిని
ప్రణుతి జేసి। చిత్తసత్తుల నిన్నెంచి చెప్పనాడ। భవవినాశక
హరి హర పశుపతీశ॥ 1

సీ॥ శాస్త్రజాలంబులు చదివి చూడగ లేదు మరియు పురాణముల్ మమతతో
పఠియించగా లేదు బహువిధలక్షణగ్రంథ రాజముల నేగని యెరుంగ (ద
వ్యాకరణ పదములు వల్లించగా లేదు సూత్రభాష్యంబులు చూడ లేదు
పెద్దలగనుగొని వద్దజేరియు వారి పాదముల్ సేవించి భక్తితోడ
గీ॥ ఆశ్రయించియు యే బోధ లందియెరుగ। సర్వమున యొక్క రీతిని
సాధుబుద్ధి। వర్తిలుచు ప్రార్థన మొనర్తు వరద నిన్ను। భవ వినాశక
హరి హర పశుపతీశ॥ 2

సీ॥ చెప్పెద నేనొక్క చిన్నదౌ శతకము చిన్నసంశయుడనై సీసములను
యున్ని యెరుంగను యతిగణప్రాసముల్ చిన్నవాడను గురుసేవ జేసి
మత్తుడ పాపుడ మతిహీనుడను పర సతికి చేచిక్కిన చపలగుణుడ
తప్పులో నొప్పులో దడయక గూర్చెద చెరకువంకైనను చెడున తీపి
గీ॥ నిన్నుగానియొండ తప్పెట్లు నిలమనయ్య। సర్వమున నీవు నిలచిన
సరణిగనిన। తప్పువప్పుల నెన్నంగ ధర్మమగునె। భవవి॥ 3

సీ॥ జగతి ధర్మంబుల చర్చించి చూడంగ జాతిమత్సరముల చేత వెలసె
జాతి ధర్మంబుల సరణిచెప్పుటగాని చరియించగా బోరు జగతిజనులు
జాతి యెక్కువయంచు చండాలసేవల చరియించువారికి జాతిగలదె
తనజాతిధర్మంబు తప్పకనడచిన తమ వినాశంబగు తగ్గుదైన
గీ॥ యొప్పుధర్మైన తనరదు మెచ్చు సుఖము॥ నిశ్చయముగన్న జగతిని
విన్నగోల్వ। జాతిమతధర్మభేదముల్ జాడ్యమగునె। భవవి॥ 4

సీ॥ జననిబ్రాహ్మణజాతి జనకుడే క్షత్రియజాడ తనయునికుల మేదో తరుణి
జనకుడుజననియు జాతిధర్మముగమనించి యుండచిననిలచుకులము (ఎవరో
జననిధర్మముదప్పి సంచరించిన తండ్రి సద్ధర్మమునున్న జాతిలేదు
తన జన్మమాదిని తల్లిదండ్రులమది చలియించి పరులపై జలగెనేని
గీ॥ జన్మసంకర మయ్యెను జాతదేదొ। అంగ లింగాల సంగమునందు
సుతుని। జాతి జననికి తెలియును సత్యముగను। భవవి॥ 5

సీ॥ బ్రాహ్మణకులమున ప్రభవించినంత నే బ్రహ్మత్వమబ్బునా బ్రహ్మజాతి
కర్మలు నడువక కాశికి జనినను నిర్మలమబ్బునా నియతిలేక
కర్మలు జేయుచు కర్మఫలంబున కాంక్షవదలకున్న కర్మ తెగున
జాడ్యము మెడదాల్చి జపతపంబులుసల్పమర్మము గుంగక మాయ తెగున
గీ॥ జన్మకర్మలజాడల చర్చజేసి। మనసుమనసునజయమునంది మనసునిలిపి
ఆత్మగతిగూడకను నిను అందనగునె। భవవి॥ 6

సీ॥ ఆశను పాశము లేశముంచకగోసి ఆనందమయుడయ్యి అన్నిటందు
వేషభాషలుమాని వేరుచింతలు లేక భోగంబులనురోసి బుద్ధినిలపి
భూతజాలములందు పూర్ణమౌదయగల్గి హింస జేయుటమాని హంస నెరిగి
అఖిలకర్మలు జేసి ఆరిటి దెగగోసి। ఆరుమూడిటిమాసి అహము విడచి।
అంత యిరువదొక వెయ్యి ఆరునూర్లు। హంసజపమును అర్పించి హంస
లయము। నందకుండిసనీ ఐక్యమందనగునె। భవవి॥ 7

సీ॥ సుజనగోష్ఠియుఁగల్గి కుజనసంగతిమాని విజనస్థలంబున వేడ్క నిలచి
గుణములన్నియుఁ వీడి గురువరు సేవించి కూర్చుండి భ్రూమధ్యగురిని నిలపి
మానసముతో నుండి మనసు యింద్రియ ప్రాణమారుతంబులసందు మగ్నపరచి
జిహ్వాగ్రమును ద్రిప్పి చిన్ని నాలుక కొంటితో జేర్చి చిన్ముద్రతో డనిలచి
గీ॥ మరి నిమీలితనేత్రుడై మరచి తన్ను। తనదు తనువునగనియును దనరి
నిన్ను। అంకుగనుఁగొన్న మరి జన్మలందబోరు। భవవి॥ 8

సీ॥ విశ్వేశ విశ్వాత్మ విశ్వంబునకతీత విశ్వ స్వరూపక విశ్వనిలయ
విశ్వసృష్టిస్థితి విలయకారణకర్త విశ్వసంరక్షణ విశ్వతేజ
విశ్వజనాధార విశ్వసేవితపాద విశ్వమోహనరూప విశ్వవరద
విశ్వపాపవినాశ విశ్వజ్ఞ మునిపోష విశ్వపావన సదా విశ్వవంద్య
గీ॥ విశ్వసంహారకారణ వేదవేద్య। విశ్వమును కుక్షినిడుకొన్న విధివిధాన
విశ్వవిధిబాపుకర్తవు విధివి నిధివి। భవవి॥ 9

సీ॥ సగుణ నిర్గుణరూప సర్వవిద్యాధార సత్యస్వరూపక సంగరహిత
జీవాత్మపరమాత్మశివకర శ్రీలోల మునిపాలఘనకాయపుణ్యపురుష
ఆదిస్వరూపక అచలాత్మ అధికాత్మ ఆనందమయరూప అసురశిక్ష
కాంచనాంబరధర కమనీయమృదుగాత్ర కనకాచలనివాస కలివినాశ
గీ॥ నాదబిందుకళాతీత భేదరహిత। నవ్యశుభగాత్ర రవిశశినయనయుగళ
మణిమయకిరీటమస్తక మహితవేష। భవవి॥ 10

సీ॥ వాచామగోచర వాదభేదాతీత వైరాగ్యగుణయుత వర్ణరహిత
వైకుంఠపురవాస వాసుకిభూషణ వైడూర్య మణి రత్న వజ్రకవచ
వనమాలికాహార వక్షస్థలవిశాల వజ్రకంకణహస్త వనధిశయన
పంచకోశాతీత బ్రహ్మవిద్యాకార నిత్యనిరంజన నిర్వికార
గీ॥ అచ్యుతానంతగోవింద అబ్జనేత్ర। ఆదికాదులకాదిరూపా ఆదిపురుష
వర్ణనాతీత ముచికుంద వరద యీశ। భవవి॥ 11

సీ॥ జన్మంబు మరణంబు జాతినీతులు లేవు సుఖదుఃఖముల నెన్ని చూడబోవు
చలియెండవానలజంకవు మరి జయముసప్రీతి అపజయమునను వగయు
జెందవు భయమును జెందనేరవు మరి ఆదిఅంత్యంబులు అందబోవు
నష్ట లాభములేదనను లక్ష్యమే లేదు కామక్రోధముల నేకలతబడవు
గీ॥ సఖులు రిపులను భేదంబు సలుపవెపుడు। లోభ మద మత్సరంబుల
లొంగబోవు। నీదువిధమెన్నతరమానె నిఖిలరూప। భవవి॥ 12

సీ॥ యేదిక్కునను జూడ యేకమై నీవున్నజాడ నెరుంగరు జగతిజనులు
అచలమచలమన్న అచలమందున యున్న అర్థమెరుంగరు వ్యర్థులగుచు
అచలమైయున్నను నీవు ఆనందముగ యున్న అంతు తెల్యగలేరు కొంతమంది
జీవులలోపల చిత్కళరూపమై వెలుగుచునున్నట్టి విధము తెలియ
గీ॥ జాలనేరక మాయనుజలగి అచల । మునను పరమాత్మ వునికెట్లు
గనుటయెట్లు । యనుచుబల్కుదురందు నిన్నరయలేక । భవ॥ 13

సీ॥ వున్నావా లేవా నీవున్న చోటెచ్చటో వూహించిగనిన నీవున్నవిధము
వుంటివాకారమై పృథ్వికెల్లను మరి గగనంబునందున గాలియందు
అగ్ని జలంబుల ఓషధులందును అందిందనలనరాక అన్నిటందు
వుంటివి స్థిరముగా వున్నట్లుగనరాక అచలరూపుడవయ్యు [illegible]రసి గనిన
గీ॥ నీవుయుండిన సర్వము నిలచియుండు । నీవులేకున్న నొకటియు నిలువ
బోదు । గాన నీతావు వునికియు గనవశంబె । భవ॥ 14

సీ। అజుడవవ్యయుడవు అమలుడవు అనాదిపురుషుండవు ఘనుడవు పూర్ణుడవు
కాలరూపుడవును కర్తవు భోక్తవు కర్మకారణుడవు గతిపతివి (ను
కలిరూపుడవు మరి కలివినాశకుడవు తెగని వెరుగని తెల్పకుడవు
యిచ్ఛాప్రకాశ హైచిన వేల్పువు సచ్చరిత్రుండవు సాధకుడవు
గీ॥ కర్మచేయించువాడవు కర్మఫలము । నొసగుదాతవు అకర్మయున్న
అయ్యు । సముడు అధికుండు లేనట్టి సాక్షివవు । భవ॥ 15

సీ॥ శివుడవు అజుడవు శ్రీకృష్ణుడవు ఆదిప్రాణరూపుడవు మరి ప్రభుడవీవు
సంకల్పమయమగు సగుణశక్తియు నీవు చంద్రసూర్యులు నీవు శబ్దమీవు
జ్ఞానమజ్ఞానము జ్ఞాపకశక్తియు మంత్రయంత్రంబుల మహిమ నీవు
పూజకులగువారల పురుషోత్తముడవీవు పుణ్యపాపములిన్ని బుధుడవీవు
గీ॥ మాయవదలించి సుఖమిచ్చుమంత్రమీవు । మనసుమరపించు నాదస
మార్గమీవు । మేరలేనట్టి సాయుజ్యమీవెయగును । భవ॥ 16

సీ। చక్కని వేల్పువు చక్కడవీవుండ నెక్కువేల్పులజేరి మొక్కనేల
చక్రాంకితపులను పక్కలుచూడక చక్కదిక్కున బుద్ధి చిక్కబట్టి
దిక్కునీవనినమ్మి మిక్కిలిభక్తితో చక్కగానొల్చిన నిక్కముగను
చిక్కులుదీర్చి నాదిక్కున నీవుండి యెక్కువపదమివ్వ తక్కువేమి
గీ॥ యెక్కువేలను జగతీశ నిక్కముగను । యొక్కకను రెప్పపాటు నీయొ
క్కరూపు । చక్కగానిల్పిజూపిన జాలునయ్య । భవ॥ 17

సీ॥ సుజనగోష్ఠియుఁగల్గి కుజనసంగతిమాని విజనస్థలంబున వేడ్క నిలచి
గుణములన్నియుఁ వీడి గురువరు సేవించి కూర్చుండి భ్రూమధ్యగురిని నిలపి
మానసముతో నుండి మనసు యింద్రియ ప్రాణమారుతంబుల సందు మగ్న పరచి
జిహ్వాగ్రమును ద్రిప్పి చిన్ని నాలుక కూటితో జేర్చి చిన్ముద్రతోడ నిలచి
గీ॥ మరి నిమీలిత నేత్రుఁడై మరచి తన్ను । తనదు తనువున గనియును దనరి
నిన్ను । అంకుగను గొన్న మరి జన్మలందబోరు । భవవి॥ 8
సీ విశ్వేశ విశ్వాత్మ విశ్వంబునకతీత విశ్వస్వరూపక విశ్వనిలయ
విశ్వసృష్టిస్థితి విలయకారణకర్త విశ్వసంరక్షణ విశ్వతేజ
విశ్వజనాధార విశ్వసేవితపాద విశ్వమోహనరూప విశ్వవరద
విశ్వపాపవినాశ విశ్వజ్ఞ మునిపోష విశ్వపావన సదా విశ్వవంద్య
గీ॥ విశ్వసంహారకారణ వేదవేద్య । విశ్వమును కుక్షినిడుకొన్న విధివిధాన
విశ్వవిధి బాపుకర్తవు విధవి విధవి । భవవి॥ 9
సీ॥ సగుణ నిర్గుణరూప సర్వవిద్యాధార సత్స్వరూపక సంగరహిత
జీవాత్మపరమాత్మ శివకర శ్రీలోల మునిపాలఘనకాయపుణ్యపురుష
ఆదిస్వరూపక అచలాత్మ అధికాత్మ ఆనందమయరూప అసురశిక్ష
కాంచనాంబరధర కమనీయమృదుగాత్ర కనకాచలనివాస కలివినాశ
గీ॥ నాదబిందుకళాతీత భేదరహిత । నవ్యశుభగాత్ర రవిశశినయనయుగళ
మణిమయకిరీటమస్తక మహితవేష । భవవి॥ 10
సీ। వాచామగోచర వాదభేదాతీత వైరాగ్యగుణయుత వర్ణరహిత
వైకుంఠపురవాస వాసుకిభూషణ వైడూర్య మణి రత్న వజ్రకవచ
వనమాలికాహార వక్షస్థలవిశాల వజ్రకంకణహస్త వనధిశయన
పంచకోశాతీత బ్రహ్మవిద్యాకార సత్యనిరంజన నిర్వికార
గీ॥ అచ్యుతానంతగోవింద అబ్జనేత్ర । ఆదికాదులకాదివౌరా ఆదిపురుష
వర్ణనాతీత ముచికుంద వరద యీశ । భవవి॥ 11
సీ॥ జన్మంబు మరణంబు జాతినీతులు లేవు సుఖదుఃఖముల నెన్ని చూడబోవు
చలియెండవానలజంకవు మరి జయమునప్రీతి అపజయమును వగయు
జెందవు భయమును జెందనేరవు మరి ఆది అంత్యంబులు అందబోవు
నష్ట లాభము లందునను లక్ష్యమే లేదు కామక్రోధముల నేకలతబడవు
గీ॥ సఖులు రిపులను భేదంబు సలుపవెపుడు । లోభ మద మత్సరంబుల
లోంగబోవు । నీదువిధమెన్నతరమానె నిఖిలరూప । భవవి॥ 13

సీ॥ యేదిక్కునను జూడ యేకమై నీవున్నజాడ నెరుంగరు జగతిజనులు
అచలమచలమన్న అచలమందునయున్న అర్థమెరుంగరు వ్యర్థులగుచు
అచలమైయ్యును నీవు ఆనందముగ యున్న అంతు తెల్యగ లేరు కొంతమంది
జీవులలోపల చిత్ప్రకాశరూపమై వెలుగుచునున్నట్టి విధము తెలియ
గీ॥ జాలనేరక మాయనుజలగి అచల । మునను పరమాత్మ వునికెట్లు
గనుటయెట్లు । యనుచు బల్కుదురందు నిన్నరయ లేక । భవవి॥ 13

సీ॥ వున్నావొ లేవో నీవున్నచోటెచ్చటో వ్రాహించి గనిన నీవున్నవిధము
వుంటి నాధారమై వృథ్వికెల్లను మరి గగనంబునందున గాలియందు
అగ్ని జలంబుల ఓషధులందును అందిందనుటరాక అన్నిటందు
వుంటివి స్థిరముగా వున్నట్లుగనరాక అచలరూపుడవయ్యు నరసి గనిన
గీ॥ నీవుయుండిన సర్వము నిలచియుండు । నీవు లేకున్న నొకటియు నిలువ
బోదు । గాన నీ తావు వునికియు గనవశంబె । భవవి॥ 14

సీ॥ అజుడవన్వయుడవు అమలుడవు అనాదిపురుషుండవను పరిపూర్ణుడవు
కాలరూపుడవును కర్తవు భోక్తవు కర్మకారణుడవు గతివి పతివి [illegible]
కలిరూపుడవు మరి కలివినాశకుడవు తెలుగగ పెరుగ నిల్పకుడవు
యిచ్ఛావిహారగ హెచ్చైన వేల్పువు సచ్చరిత్రుండవు సాధకుడవు
గీ॥ కర్మచేయించువాడవు కర్మఫలము । నొసగుదాతవు ఆకర్మయును
అయ్యు । సముడు అధికుండు లేనట్టి సాక్షివీవు । భవవి॥ 15

సీ॥ శివుడవు అజుడవు శ్రీకృష్ణుడవు ఆదిప్రణవరూపుడవు మరి ప్రభుడవీవు
సంకల్పమయమగు సగుణశక్తియు నీవు చంద్రసూర్యులు నీవు శబ్దమీవు
జ్ఞానమజ్ఞానము జ్ఞాపకశక్తియు మాత్రయంత్రంబుల మహిమ నీవు
పూజకులాలనా పురుషోత్తముడవీవు పుణ్యపాపములిచ్చు బుధుడవీవు
గీ॥ మాయవదలించి సుఖమిచ్చు మంత్రమీవు । మనసుమరపించు సాధన
మార్గమీవు । మేరలేనట్టి సాయుజ్యమీవయగును । భవవి॥ 16

సీ॥ చక్కని వేల్పువు వక్కడవీవుండ నెక్కు వేల్పుల జేరి మొక్కనేల
చక్కటి రిపులను పక్కలు చూడక వక్కదిక్కున బుద్ధి చిక్కబట్టి
దిక్కు నీవనినమ్మి మిక్కిలి భక్తితో చక్కగా గొల్చిన నిక్కముగను
చిక్కులుదీర్చి నాదిక్కున నీవుండి యెక్కువ పదమివ్వ తక్కువేమి
గీ॥ యెక్కువేలను జగతీశ నిక్కముగను । యొక్క కనురెప్పపాటు నీ యొ
క్కరూపు । చక్కగా నిల్పి జూపిన జాలునయ్య । భవవి॥ 17

సీ॥ అందిందుయనుగాక యందునగనరాక అంతనీవైయుంటి వింతగాను
అందుచే నీయునికి అందజాలక మున్ను అందిందుతిరిగిరి ఆదిమునులు
చూడ నేత్రములున్న చూచినచో నెల్ల సిద్ధమైయుంటివి స్థిరముగాను
చూడజాలరు నిన్ను చూచిచెప్పగలేరు చూచినవిధమంతసుందరముగ
గీ॥ చెప్ప వింతగవిని సంతసించిపిడప । చెప్పజాలరు విను కాలమప్పుడైన।
అర్థమెఱుగగలేరు నిరర్థులగుచు । భవ॥ 18

సీ॥ వందనీయుడవీవు అందిందుయనరాక పొందుగా అన్నిచోట్లందముగను
ఆనందమయుడవు అన్నిట దిశలను పర్వంబులందున బయలునందు
విజ్ఞానమయుడవు విధినిషేధములందు ప్రజ్ఞలెఱుంగవు ప్రభలు లేవు
స్వప్రకాశుండవు సంధ్యల వంధ్యల సందేహములు లేవు సర్వగుడవు
గీ॥ అద్వయుడవు అనంతుడ వచ్యుతుడవు । అమలుడవు అశరీరివి ఆద్యు
డవును । వేదవిదుడవు వేదాంతవేద్యుడవును । భవ॥ 19

సీ॥ సగుణుడవీవని చర్చించిగనబోవ సగుణమెప్పటికైన సమసిపోవు
నిర్గుణుండవు యన్న నిలువచోటేలేదు నినుజూచువచ్చుట నిలుచుచోట
ద్వైతభావుడవంచు తరచిచూచెదమన్న కర్మమార్గాలము లేకకలతగలిగె
యీమూడు విధులలో యేదియు గాకను వెలసియుంటివిని వేదధర్మ
గీ॥ తెల్లకోలగును మతకర్తలెన్ని పలుకు । మతవిధానములను తప్పు మరి
యు నిన్ను । యటులగని నిర్ణయింపగ నలవియగును । భవ॥ 20

సీ। ఆదికనాదివై ఆనందమయుడవై బరగు నీబయలందు ప్రథమమందు
సంకల్పరూపమౌ సగుణశక్తి జనించె అందునకంతంతకైదు జేసి
అందు వక్కొక్కదాని కైదైదుగాగూర్చి ఒప్పుగా యిరువదియైదు జేసి
యన్నిట దేహము యేర్పచియును మాయతను అట్టిదగు కాయమున జేరి
గీ॥ యిరువదారవ తత్వమై నిలచి జనుల । తనదు గుణముల యందున
దగుల జేసి । తిప్పుచుండును మరిమీదిగినకొలది । భవ॥ 21

సీ॥ అట్టితత్వములతోనైన దేహంబున ఆధారమున నీవు ఆదివగుచు
వశషసలను నాల్గువగుసకోణంబులు గల్గుపద్మముమధ్య గణపతియున
కాంచనవర్ణమై గగనసాదృశమునై ఆరువందలుహంసలందుకొనుచు
కూర్చుండునిలయమై కుండలిమూలమై పానసంచారమై ప్రణవమయత
గీ॥ శుద్ధశత్యప్రధానమై సూక్ష్మమగుచు । వెలుగు వెలుగుల వెలిగించు
వేగమయ్యు । వెలసియుంటివి అన్నిట వేల్పువగుచు । భవ॥ 22

సీ॥ మరియును స్వాధిష్ఠమను చక్రమందున బభమయరల లనబరగు ఆరు
దళములమధ్య విధాతనామంబున రాజసగుణ మనురక్తిగూడి
మెరుపువర్ణంబున హంసలుఆఱువేలు ఆరగించుచును అకారమయుత
మూత్రపువాకిటమూలమై శుక్లము దరలించి జీవుల ధరణియందు
గీ॥ గలుగజేసెటిబీజమై గగనమయుత। వెలుగుచుంటివిగదఅన్ని వేళలందు
జీవులన్నిటియందును చిత్రముగను। భవవి॥ 23

సీ॥ నాభిదేశంబున నారాయణుండవై డఢణతథాదధనాపఫ యను
పదిదళంబులనొప్పు మణికర్ణికాచక్ర మధ్యమాన వుకారమయుతధవళ
వర్ణదేహుండవై వాసుకిపాన్పుపై బవ్వళించియు పాలవార్థినడుమ
ఆఱువేలహంసల ఆరగించుచు నాల్గుముఖములబ్రహ్మకుమూలమయ్యు
గీ॥ వెలుగుచును జీవులకు అన్ని వేళలందు। అన్నమొసగుచు నుందువు
మన్నగాను। సత్వము సమానవాయుసంచారమునను। భవవి। 24

సీ॥ కఖగఘఙచఛజఝఞటఠల నెడు పన్రెండుదళములతో అ
నాహతకమలంబునందున శంకరుడవై ఆఱువేలహంసలనందుకొనుచు
నీలవర్ణంబున లీలగా కుక్షి మకారంబునను ప్రాణగాలి మయాత
మానసనిలయమై మరితమోగుణమున మృత్యువుగూర్చుచుమోహాకలత
గీ॥ పొందజేయుచునుందువు పుడమిజనుల। తృప్తి పొందగనియ్యవు లో
లగనియవు। గలిగియుందువుజగముల కల్పములను। భవవి॥ 25

సీ॥ వరుస అఱులుగా బరిగిన పదహారుకోణముల విశుద్ధకోనలోన
కంఠదేశంబున కావలియుండియు దేహివై నవరుచుల్ తెలిసికొనుచు
తిననైనవస్తువుల్ తినుచును వాటిని పంచకోశములకు భాగవరుస
నింపుచు జీర్ణించి నేరి రసంబులుగొంచు పిప్పినివిడచుచు బేలవగుచు
గీ॥ వెయ్యిహంసలనందుచు వేళలందు। సకలపనులనుచేయుచు చావన
నుచు। మెలగుచువు నీదుమహిమకుమేరగలదె। భవవి॥ 26

సీ॥ భ్రూమధ్యమున రెండు భూబీజంబుల ఆగ్నేయకమలమునందు నీవు
బిందురూపుడవయ్యు పొందుగ నిలచియు నాదముకళలతో రంధ్రములకు
కూటస్థమయ్యును కుడియడమలనుండి వచ్చుచుపోవుచు స్వచ్ఛమయ్యు
కూడుసుషుమ్నాంతకోనలో నొకవెయ్యికుడుచుచు సర్వముగూర్చుకొని
గీ॥ మెలగుచుందువమేయమై మేటివగుచు। అందుకను రెప్పపాటు (యు
న్న అల అవిద్య। వదలునందురు జేర్చుమానవులనుతేంద్రి। భవవి॥ 27

సీ॥ వినువీధి పైయొక్క వెయ్యిదళంబుల వెలుగుమంటపములో పలను అష్ట
దళపద్మమునడుమ దనరుపీఠంబున్న భాను చంద్రాగ్నులపైన మంచి
మాణిక్యవర్ణమై మణిగణదీపమై శుద్ధాంత తేజమై చూడరాక
వెయ్యిహంసలగొంచు వేదాంతవేద్యమై మిరుమిట్లుగొల్పుచుమెరుపుతళు
గీ॥ బోలి వెలుగుచువటగదా లీలగాను । అట్టివిధివాడిగని అందు (కు
అరుగువారు । నిలచియుందురునీలోననిత్యముగను । భవవి॥ 28

సీ॥ దేవదేవోత్తమ దేవేశ అట్టినీ దివ్యతత్వంబు నే తెలియవలయు
తెలిసియు కనవలె తేటగానంతట తెంపులేకున్నట్టి దివ్యమహిమ
భువియందుదివియందు పూర్ణుడవైయున్న పురుషోత్తమాఖ్య నీపురము
యేదేశమందున యేదివ్యభవనమై యేహర్మ్యములతోడ యెక్కు (యుక్క
వైన ॥గీ॥ వింతశృంగారములతోడ వెలసియంత । పరిజనంబులతో యంత
భద్రనుయ్యు । యున్నదందును నాలోనయున్నదాని । భవవి॥ 29

సీ॥ ఎంతవాడవటంచు యెంచుకుని న్నెను ఎచ్చటనింపుగ ఎచటగొలుతు
ఎచ్చటనైవేద్యమిచ్చెద శరణని ఎచటను మ్రొక్కుదు ఎచటజూతు
ఎచ్చటధ్యానింతు ఎచట నీపరిచర్య యొనరించుచునును పాదయుగముగని
ఎందుశయ్యయొనర్తు యాదిశేషునిగూర్చి ఆకాశమందువా అవనియం (యు
దో ॥గీ॥ అంతులేకనుయున్న నీయంతచోటు । యెందుగనరాదు గాన నా
యందు నిలచి । వెలుగునినుగొల్చెదను అన్నివేళలందు । భవవి॥ 30

సీ॥ అటుయిటుయున నేలఅంతవెతుకనేల అంతుతేదనేల అలయనేల
వాదమాడగనేల భేదము దగనేల కామునోననేల కలతలేల
కామపోదననేల రచ్చచేయగనేల నొప్పించగానేల నొవ్వనేల
సెచ్చుపెరుగనేల బేలలుగానేల హెచ్చుపూజలు అందు యిచ్చయేల
గీ॥ వచ్చి హెచ్చియు మరి పుచ్చి వగవనేల । వచ్చినందుకు నీసేవనకటు
చాలు । వచ్చినదివచ్చినట్లుగ యుంచజాలు । భవవి॥ 31

సీ॥ తలక్రిందుగానయ్యుతన దేహమునయున్న హృదయపద్మముజేరి యూహా
ప్రణవమంత్రంబునుపఠియించుచును దానిపై కెత్తి అందులోపలనుజేరి (చేత
మనసుచిత్తముబుద్ధి మరి అహంకారము అన్నిటజయమొంది లక్ష్యమంచి
మనసుయేకముజేసియును దానిసేవించి మాటిమాటికి అట్టి మనసుతోడ
గీ॥ ధ్యానమొనరించుచుండినదానియందె । మనసులయమొంది ఆపద్మ
మధ్యనున్న । విభునిగని అందె సర్వము వేడ్కగనును । భవవి॥ 32

సీ॥ కర్మలలో లేదు కారణంబుల లేదు నిర్మలుడైననే నిన్ను జెందు
మతములలో లేదు వ్రతములలో లేదు మనసు నిల్వకయున్న మమత బోదు
మమత బోకున్న నేమతమైన వ్యర్థమే మమత బోయిన అన్ని మంచివగును
కోర్కెలవిడనాడి గొల్చిన సుఖమగు కోర్కెలతో నున్న కోరుదాని
గీ॥ కుడువ మరిపుట్టు పుట్టిన గుణములెచ్చు । గుణములతో గూడియున్న ని
ర్గుణుడనగునె । గుణము విడచినవాడెగా కోవిదుండు । భవవి॥ 33

సీ॥ అందిందుయనరాక యెందునుగనరాక నిండియున్నదిగదా నీదు మాయ
నీమాయవల్లనె నిర్మించబడె జగము నీవు బీజమ్మయ్యి నిలచియుండ
మాయనుండె గుణాల మగ్నులైయుండిరి బ్రహ్మవిష్ణుశివాది ప్రభృతులేక
మాయ దాటగ లేరు మనుజులెక్రియనైన మాయగెల్చిన నీకు బయలునందు
గీ॥ ఐక్యమును బొందియుందురు అదియు విడచి । మారుకల్పంబులకు నైన
మరలి జన్మ । మూలకారాబోదు మాయను మొలకబోదు । భవవి॥ 34

సీ। ఆది నిబంధమున ఓంకారశబ్దము తనకయ్యె తానగల్గె తత్త్వమంబు
తనరమునొందైన తత్త్వబద్ధమున గుణమయమైన మాయయై మసలుచుండె
సగుణశక్తి యనుటన్ సంకల్పమున్నను మొనక అవిద్యమాయయనబడినె
అంతనగల్గెను అఖిలగుణంబులు గుణములు జగమయ్యె గుర్తెరిగ
గీ॥ గుణయుతంబైన శక్తి నిర్గుణమునందు । అగుటచే నీవు సమమయ్యె
అంతజేసె । నీవు అందరిమూలను గూడి నిలువగలవు । భవవి। 35

సీ॥ ప్రణవాక్షరంబున బలుకు శబ్దము విన్న అవుమ యని అలరు అందు మొదటి
నడచు అకారమే నలువయై జగముల సృష్టించుచుండు రజోగుణంబు
చేత వుకారమే శ్రీకృష్ణుడై పోషణమొనర్చుచుండు సత్త్వమున దనరి
తలప మకారమె తామసగుణమున శివుడయ్యె లయమును జేయుచుండు
గీ॥ ముగ్గురుమూర్తులు ఆశబ్దమూలమునె । ముందుగల్గిరి జగములమూ
లమైరి । నకల అక్షరమున అంతవప్పియుండె । భవవి॥ 36

సీ॥ అందుమూలముననే అఖిలవేదంబుల ఆదిని ప్రణవంబు అలరుచుండె
సర్వమంత్రంబుల సర్వయంత్రంబుల మొదటను ఓంకారము ఒప్పియుండె
ఓంతత్సదితియని అర్జునునకు జెప్పె గీతలలో దేవకీసుతుండు
ఆర్యులెల్లరు వేదఅభ్యాసమున శుభాశుభకర్మలందును శుభముగోరి
గీ॥ ఆదిగణపతిపూజన్న అర్థమదియె । సురలు అసురులు దానినే చూ
చుచుండిరి । అదియె సుఖముని నాకిచ్చె ఆర్యుడాది । భవవి॥ 37

సీ॥ శివుడు అయ్యరమే సేవించుచును తానుపార్వతికినిచెప్పెభద్రమనుచు
శ్రీరామచంద్రుడు సీతయు దానినే బోధజేసిరి వాయుపుత్రునకును
తారకంబదెయని తరచియు సూతుడు శౌనకులకు జెప్పె శాస్త్రములను
శుకునకు వ్యాసులు సుఖతరంబనిచెప్పె శుకుడును అభిమన్యు సుతున
గీ॥ వుపనిషద్వాక్యములలోన వున్నతముగ। అదియె జెప్పిరిస్థిరమని (కొసగి
అఖిల ఋషులు। అట్టి ఓంకారమే నీవు ఆదిపురుష॥ భవవి॥ 38

సీ॥ శ్రీరామచంద్రుడు శివుడె దేవుండని సేవించుచుండెను చిత్తమునను
శ్రీ మహాదేవుడు శ్రీరామచంద్రుడే ఆదిమూలంబని ఆత్మదలచి
పూర్ణసమాధిని పూజ్యుడై సర్వదా రామతారక మనురక్తితోడ
సేవించుచుండెను శ్రేష్టులందెవరగు శంభుడా లేకను చక్రిధరుడ
గీ॥ చేరిచూడంగ రాముడే శివుడుయగును। శంకరుడె రామచంద్రుడా
శంకలేల। రామశివులకు మూలమా జపదము। భవవి॥ 39

సీ॥ ఆదిశేషుండను అహిరాజు తనుపైని శయనించియుండెను చక్రధరుడు
ఆపాన్పుపై జేరి అవని శ్రీహరిపాద సేవజేయుచునుండె చెలగియపుడు
నగలుగాదాల్చెను హరుడుఆపాముసే భూమినిఆపామెమోయుచుండె
అవనికిడిగువను అలరెడు ఆపాము పాన్పుగా నగలుగా బరగుటెట్లు
గీ॥ అవని ఆపాన్పుపై జేరి అలరుటెట్లు। అన్నినిజమనుటెట్లు లేకన్నిసున్న।
యనుటయెట్లు నీ మహిమలు గనుటయెట్లు॥ భవవి॥ 40

సీ॥ నన్నుసేవించుచు హరునిపై ద్వేషముబూనిదూషించిన భూతనాధు
భక్తియొసర్చును మరి నను ద్వేషించు వారలైనను ధర భానుచంద్రు
లున్నంతవరకును యెన్నగాయుందురు యమపురినెచు శ్రీహరియుమరియు
నారాయణునకును నాకు భేదములేదు యనిపల్కెహరుడును అంబతోడ
గీ॥ జీవులందునే భేదము చేయరాదు। అట్టిచో శివకేశవులందు భేద।
ద్వేషములుబూన యేగతో తెలియదయ్య। భవవి॥ 41

సీ॥ అద్వైతమతమును ఆశ్రయించగవచ్చు హరిభక్తుడైయుండియురయవ
చ్చు। యతియయ్యుమఠముసతతముండగవచ్చు బ్రహ్మచర్యవ్రతంబు
బడయవచ్చు। ఆలుపిల్లలగూడి ఆనందముగయింటి యందు నుడంగ
వచ్చు।అందు జపము। తపముసల్పగవచ్చు దానధర్మంబులు సనవంబులును
బహుసలుపవచ్చు।గీ॥యేదిజేసినమనసుజయించరాదు. కోర్కె లేకుండ
వలెమరిగుణము లేని। మనసుగావలె నినుగనమాన్యచరిత। భవవి॥ 42

సీ॥ మాయగారడివాడు మన్ను చేతనుబట్టిమూసి తెల్లగజూపు భాసురముగ
భూతవైద్యుడు పెనుభూతరోగినిబట్టి బెదరించిబహుకళల్ జేల్పినటుల
పిల్లియు పిల్లల సెకలించి యిల్లెల్ల దిప్పుచు బహుయిండ్లుదిప్పినటుల
మనసు అనేకమౌ మమతలలోదూరి ప్రతినియమంబున హితవుగాను
గీ॥ తనువువిడచియు తిరుగును తలపులందు। గాలికన్నను వడిగాను కల్ల
పనుల। మనసుపట్ట నసాధ్యమౌ మునులకైన। భవవి॥ 43

సీ॥ అఖిలభూతాత్మక ఆనందముగనిన్ను అర్చించుచుండినఅంతలోన
మనసంతు లేక నే మగువలపాలిండ్ల ఆనందమాడంగ అరుగునదిగ
పరుగెత్తు మరిమరి పరధనంబులుగోన దేశదేశంబులు తిరిగివచ్చు
వడివడిగాబోవు వాడవార్తలువిన మరలించుదామన్న మరలిరాదు
గీ॥ యెట్లుపట్టుదమన్నను యోచరాక। విసుకులేక నెబోవు ఆవెర్రిమనసు।
ఔర బహుజాణ అదిగెల్వ అలవిగాదు। భవవి॥ 44

సీ॥ యొకటమాట్లాడుచు సకలమౌచోట్లకు వెళ్లుచువక దానివినుచునుండు
యొకపనిచేయుచు అకటబహుపనుల దలపెట్టుచును వేరువలనుజూచు
వంచనలందుచు వలపులగుల్కుచు తూగాడి వెలివానిదూరుచుండు
యింటఁబోరుచును వేరింటసంతోషించు రెంటకలతలాను అంటితిరుగు
గీ॥ తుట్టతుదకెట్టులేగొ కన్పట్టరాదు। పట్టికొట్టుదమన్నను వట్టిదగుచు
మనసుమర్మంబు తెలియదేమాడ్కినైన। భవవి॥ 45

సీ॥ వద్దజేరగలేదు గుద్దులాడాలేదు రద్దులెన్నోగూడు ముద్దుగాను
సద్దుసేయౌలేదు హద్దెరుంగాలేదు రద్దిమానాలేదు హద్దుదాటు
గద్దెలెక్కలేదు ముద్దుగుల్కలేదు మొద్దుగానూలేదు బద్దగించు
బుద్దెరుంగాలేదు చద్దతినలేదు యెద్దుగానూలేదు పెద్దగాదు
గీ॥ కుద్దునను జేరలేదు యేపద్దుగాదు। ముద్దగమవదు యెన్నాళ్లు మొత్తు
కున్న। యెద్దో మొద్దౌనో మనసనయెట్టిదగునో। భవవి॥ 46

సీ॥ యెంతజెప్పినగాని యెరుగదు నామన్న వింతవింతలుగన వెళ్లివచ్చు
పిచ్చిగంతులు వేయుయిచ్చయిచ్చగమరి ఎచ్చటికేగునోఎరుగరాదు
రచ్చలకేగును రాజులజూచును మురియుచునుండును ముచ్చటించు
అచ్చంపుబల్ తుర్క మెచ్చినమొనగాడు సచ్చరిత్రముగాదుచానదెపుడు
గీ॥ యిచ్చవచ్చినరీతి బోగిమ్చునయ్యె। మచ్చికయుజేసిగనరాదు మరువ
రాదు। మనసు యౌదార్ఢ్యమెరుగంగ మనుజులెవరు। భవవి॥ 47

సీ॥ వున్నదున్నట్లుగా వుండనీయగబోదు ఎన్నాళ్ళవచ్చుట పోవుచుండు
వచ్చినదనియేమి వక్కటి తెలియదు మెచ్చువిద్యల నెన్ని మెచ్చుచుండు
నిచ్చెన లెక్కను నిక్కియుచూచును విధులువార్ధులుగను విందియుండు
నిదు రెప్పపాటులో నిజముతానైయుండు పిలచినపలుకదుపిచ్చిగాదు
గీ॥ యింటిలోనుండబోదు యేఘుంటయుందో । కుప్పగాల్చియు మరియొక
కుప్పకేగు । మనసుగనిపట్టగారాదు మనుజులకును । భవవి॥ 48

సీ॥ అష్టాంగయోగంబులభ్యసించగబోను నిష్టసిద్ధులుగను యిచ్ఛజేయు
దుష్టసాంగత్యము తొలగియేయుండును నిష్ఠగానిల్చును నింగికెగురు
అష్టమదంబుల కవ్వలయైయుండు కష్టములేకుండగాంచు గురుని
అట్టిట్టులనుబోక ఆనందమైయుండు చట్టుమీదికినెక్కి సమసిపోవు
గీ॥ అప్పుదీరినఅప్పుడే చెప్పకేగు । అణిమిపట్టిన యుండదు అలపిగాదు ।
మనసుమహిమల నెరిగిన మనిషిగలడె । భవ॥ 49

సీ॥ యెంతని చెప్పుదు యేమనివర్ణింతు మనసుమహిమలెల్ల మానవీయ
కవియగు రవియగు కాలకంఠుండగు కల్పంబులుండును కదలుచుండు
వక్కటిగానుండి పెక్కండ్లుగూడు వక్కాణంబున చిక్కబోదు
వన్నెయొన్నగరాదసున్నయనుంగాదు అంగవిహీనుండు లింగమూర్తి
గీ॥ యేడుగుర్రాల రథమున నేగుచుక్క । పదియు రెండిండ్ల మధ్యలో
నుండి గదిసియుండు । వెర్రిగాబోదు వేదాంత వేద్యుడతడు ।భవవి॥ 50

సీ॥ పదియింద్రియములకు ప్రభువుగానుండి యేకాదశేంద్రియమనగాను
వెలయు । ననియు శ్రీకృష్ణుడు అర్జునునకు జెప్పె గీతలయందున కేవలాత్మ
విధులును స్మృతులలో విరివిగా జెప్పె మనసుజయించనే మార్గమైరి
ఏకాదశి నెరింగి జోకతో వుపవాస ముంచినవారలే మునులనంగ
గీ॥ అట్టి యేకాదశినిపట్టి గట్టిగాను । ద్వాదశదళంబులందున దనరుశివుని
ఐక్యమొనరించ సర్వము అందనగును । భవవి॥ 51

సీ॥ అదియెట్టులన్నను అమనసవెల్లిన దశమిని వకపూట దగభుజించి
వక్కపొద్దుండియు తప్పుగా యేకాశి నిశిని జాగరణంబు నియతిజరపి
ద్వాదశిదినమున దనరి పారణజేయ శ్రీవిష్ణు పదమని శ్రేష్టమనుచు
చెప్పె వేదములును చెలగి పురాణముల్ గోప్యముగాజేసి గుర్తులిట్లు
గీ॥ సూత్రమెరుగరు అర్థముచూడబోరు । చెలగి యేకాదశీనిష్ట చేయబోరు
యెట్లు పట్టిగ మనసు జయించనగును । భవవి॥ 52

సీ॥ రుక్మాంగదుండదే రూఢిగా యొనరించి తనదేశప్రజలను దనరజేసె
అంబరీషుండదే ఆచరించెనుమరి ప్రహ్లాదుడొనరించి బాల్యమునను
చిక్కడెందునయని చెప్పెనుతనజాతి శిశువులకును తన్ను జీరితండ్రి
తగదనిదండింప తగులక వగవక సాక్ష్యముజూపెను స్తంభమునను
గీ॥ ధృవుడుయొనరించి నిలచెను ధృవపథమున। నిజము తెలిసియు నిను
గొల్వ నీరజాక్ష। అపుడుయుండినవాడవు యిపుడు లేవ। భవవి॥ 53

సీ॥ అల్లామహమ్మదు అద్దానిసేవించి తెలిసి యేకాదశి తెల్లవారు
ఝామున స్థిరమగు సాయుజ్యమునుగనె మరి ధర్మశాస్త్రముమమతతోడ
వ్రాసియు తనజాతివారికిబోధించె నమువకతప్పిన నరకమనియె
వుత్తరదిశ రాళ్లు వుంచగా తగదని మక్కామసీదులో మస్తకమును
గీ॥ వైచె యెదురయ్యె నీధర్మవైభవముకు। తెలియుసాధ్యముగాదది
తెలిసివ్రాసి। భక్తులెందరు నీదివ్యపథముగనిరొ। భవవి॥ 54

సీ॥ మూఢిటి హెచ్చించి మూఢత్వమభివృద్ధిగావించిబహుకల్తగలుగజేయు
సంకరకార్యముల్ సమకూర్చి యెక్కువ చింతలులోగూర్చి చిక్కుపెట్టు
మత్సరంబులుగూర్చు మత్వైరములదించు వాదంబులాడించు వంగజేయు
క్లేశములన్నిట కేకలు వేయించు రోషంబుదించదు రోతచేయు
గీ॥ వలనుగానెన్ని బుద్ధులో వర్తింంగ। జేయుచుండు అజ్ఞానమ్ము చెడ్డ
తమము। దాటిఅణచంగ నేరరు ధరణిజనులు। భవవి॥ 55

సీ॥ భూతంబులనుదిట్ట పోసగించుచుండుచు బుద్ధిమాంద్యము జేయు పుడమి
యంత। రాగంబుతీసును రంజిల్లనివ్వదు రానివ్వకుండను రచ్చజేయు
నిత్యమనిత్యమా నిజవస్తుతత్వము యెన్నగానియ్యను వున్నతముగ
శమదమాదుల నెంచి సాధించనివ్వదు శాశ్వతానందంబు సాగనియదు
గీ॥ హింసజేయించు హంసల నెంచనివదు। యెంతపుణ్యాత్ములైనను సంత
తంబు। గెలువలేరుయజ్ఞానము కేవలముగ। భవవి। 56

సీ॥ దానధర్మంబుల తలపెట్టనివ్వదు చేయువారల నిందజేయజేయు
మును తనకుపకారమును జేసియున్నట్టి జనులకేకీడును సలుపజేయు
పరనిందజేయించు పామరత్వముబెంచు దీనులదండింప దించుమరియు
అనృతంబులాడించు అపవాదమొసులపైబరగించి బాధింపబంపుచుండు
గీ॥ జూదములపేర్మిగల్పించి చోరగజేయు। యెంతఆశ్చర్యమో మది
యెంతమహిమొ। తెలియరాదు యజ్ఞానము గెలువరాదు।భవవి॥ 57

సీ॥ లోభ మెక్కువ జేయు లోగించు దొరలకు దండగ ల్బెట్టించు తాపమిచ్చు
తన తావు తెలియక తన్నుండగా జేయు తనను తా భూషించుకొనగ జేయు
శృంగములను గూర్చు సుగుణము సడలించు వలపుల వలపించి మెలగ జేయు
రొఖ మెక్కువ జేయు రొండొదిగన జేయు మున్నున్న దాని నేమన్న జేయు
గీ॥ అందియుండనుతన్నది అన్ని పనుల । అందియుండియు తనకది అంద
బోదు । గనియు వర్ణించ రాదు యజ్ఞానమహిమ । భవపతీ॥ 58

సీ॥ అందింపయును గాక యొందునో యన రాక వంట నేయుండు నెవ్వాకైన
రూపంబు లేనిది రూఢిగాగన బోతె వోపిక గలదది మాపు రేపు
సున్నగా నీయకు యెవ్వాళ్లకైనను చురుకుగా నుండును చూరగొనును
యింటిలో నేయుండి యిల్లెల్ల జెరచును ఆధారమైయుండు అవనికెల్ల
గీ॥ యెంత వేడినగాని చోటింతయివదు । యెప్పుడు పోరు నునుండును
మెడము లేక । అలవిగాదు అజ్ఞానము ఆలిమెపుడు । భవపతీ॥ 59

సీ॥ యింటిలో పలపోరు యీదజాలక హరి దారుకూపంబును దాల్చియుండె
యింటిలో పలపోరు యీద లేక హరుండు లింగరూపు దయ్యెనింగికెగసె
యింటిలో పలపోరు యీద లేక యముండు ఒక కాలు అగ్నిలో నుంచియుండె
యింటిలో పలపోరు యీదజాలక జీవు డిల్లిల్లుదిరుగుచు వెళ్లుచుండె
గీ॥ యింటిలో పోరు యన నది యెట్టిదగునొ । యింటిలో నున్న ఆయింతి
యెట్టిదగునో । దానిజాడను తెలియగా దగదు తగదు । భవపతీ। 60

సీ॥ యింటిలో పలిఆలు యింత జేయుచునుండ వెలిఆలు బాధేమి వేధ జేయు
యింటిలో పలిఆలు జంట బాయక యుండు అవనిపై తానున్న అంతవరకు
అదితన్ను విడచిన అపుడె తానుండగ తావుయుండగబోదు తానె లేదు
అది లేక యుండిన అపుడె లోకము లేదు అదియున్న జగముండు అన్నియుండు
గీ॥ తెలిసి విడువగరాదది తెలివితోడ । తెలసికొనినను అప్పుడే తెగును
అట్టి । తెలివిగూర్చి యజ్ఞానము తెంపునయ్య । భవపతీ। 61

సీ॥ యిల్లెల్ల తా నా యెనిలు వెల్లివిషమాయె నిజము కానిది ఆయెనిక్కడాయె
వచ్చిపొయ్యేదాయె చచ్చేది కాదాయె నిలచికన్గొనిసను నిల్వకాయె
నిన్నిరుంగుదమన్న నిముష కాలంబైన నిలువనీయని దాయె నీదె ఆయె
మున్ను నీలో బుట్టి నన్ను జేసినదాయె నీలోను లేకయే నాలొనిలచె
గీ॥ లీలగా కల్పనయొనర్చి లెఖ లేని । చిక్కులను బెట్టుచున్న ఆచిన్ని మాయ
దాటగా మనుజుల కెట్లు తరముగాదు । భవపతీ॥ 62

సీ॥ ఎరిగి దాటుదమన్న ఎరుగనీయదు మరి పెరుగ జేయును గాని విరుగనియదు
నిజధర్మములయందు నేరనొంచగ జేయు కాని వేషునమని బూనజేయు
లంచమిచ్చినగాని మంచ్చెక్కనివ్వదు మచ్చిక జేసియు ముచ్చువేపు
మున్నాళ్ళముచ్చటల్ ముగిపించు హెచ్చుగావన్న రానియ్యదు మవసథిముంచు
గీ॥ అన్న నీమాయచిత్రంబులెన్ని గెలువ । అలవిగాదు నీకరుణను అంద
కున్న । అద్ది దయచేసిబ్రోవవే ఆదిపురుష । భవవి। 63
సీ॥ పరమార్ధతత్వము నెరుగదలంచిన మరపించు ఆణవమలము దాని
గురుని జేరియు వేదగోప్యము తెలిసికొనునపుడు అయ్యర్థమునను బుద్ధి
జొరగనీయక చేయుచుండు కార్మికమల మనునది మాయేయు మనెడు మలము
పాపకార్యములందు బరగించి బుద్ధిని గాఢయజ్ఞానము గలుగజేయు
గీ॥ మాయికమలంబు నిలవియు మూపు రేపు । ఆత్మ నెరుగంగనియ్యవు కానసి
యిట్టి । వెల్లమొటు దాటతరమౌను వేదవేద్య । భవపి॥ 64
సీ॥ సత్యమగు పరమేశ్వరుని యందు అసత్యమైన భానంబు సన్నుతముగాగ
గలుగ జేసియు మరి అలపరమాత్ముని తెలియగానియ్యక గలతలోలుక
జేయుచుమరుండును చెలగితిరోదాం మలమును సదిచాలమత్సరించి
వలనుగా యిటువెన్నో వర్తులు మను నాడు చిత్తమల్లప్పుడు చెరచుచుండె
గీ॥ జన్మమాదినియిట్లు అన్నిసంచిలోను । చేప్పుకొని పుట్టితినో మధ్య చెంది
నానో । తెలియజాలను సర్వేశ దీనవరద । భవపి॥ 65
సీ॥ తనువున ఆమాయ తనరు యేదక్కన యనివిచారించిన అచలుడైన
పరమేశ్వరునియందు ప్రతిఫలించిన మాయ ప్రతిబింబమగుచు ఆపరము దున్న
పట్టున నేయుండబడునని పెద్దలు పరమేశనీలో రాబడిన మాయ
నీవున్నచోగాక యికయెటయుండును నీవున్నతావెవ్వాహించవలెను
గీ॥ కనులకుదియందు ఘనముగా కదలుచున్న । ఛాయయే పరమేశ్వరు
ఛాయయనిరి । ఆత్మవేత్తలు నిన్నందు అందిపొంది । భవవి॥ 66
సీ॥ అటుగాన ఆమాయకుటిలకుంతలియయ్యె కన్నులతుదియందు కదలు
చుండు । చకచకలాడుచు సకలజీవుల యందు ఆ మూలంబునై యుండరాక
కన్నులలోనను కనుపడియును గానబడనిస్వరూపమై బరగుచుండు
అట్టిమాయను దాటి అచలమై వెలిగెడు చూపులేపరమాత్మరూపమనుచు
గీ॥ లోనిదృష్టిచె నెరిగి నిరాధమైన । జ్ఞానరూపంబు నొందియు గలత
వదలి । నిర్మలుండైననీయందె నిలువనగును । భవవి॥ 67

సీ॥ యిల్లువాకిలి నాదియిల్లాలుయును నాదియిలనున్న వన్ని నాయింటనుండె
నేఘనుండ బలుండ నేను విద్వాంసుడ నేధనాధికుడను నేసురూప
వంతుడ వైరాగ్యవంతుడ నెక్కువగుణవంతుడనుసత్కులము వాడ
బహుసుఖవంతుడ బంధువుల్గలవాడ యవ్వనవంతుడ మెచ్చురాజ్య
గీ॥ పదవిగలవాడ నాబంధుపరిజనులున్ను । అధికముగ గౌరవింతురుయను
చు బలుక । చేయుచుండుఅహంకార చెడ్డతనము । భవవి॥ 68

సీ॥ నేనుకోరినవెల్ల నెరవేరుచుండును నేర్పుగల్గినవాడ నిఖిలగుణుడ
యందరింతులనైన పొందుగాభోగింతు ముందుమాకులు లేకమరపుకొందు
భగవంతుడైనను భయపడుననుజూచి పరుగెత్తుచుండును బలముయుడిగి
సన్మానించుకొనలేరు యెంతధీరులైన నేబల్కకుండిన నిలువబోరు
గీ॥ నేనుగదయింత చేసితి యిలమీద । యెంత చతురునో చూడుము నా
తమాష । యనుమదదురహంకారయినసుతుండు । భవవి॥ 69

సీ॥ కాలచక్రంబెల్ల కడతేరు నను బాసి కదలను మెదలను కలుగబోను
కనరుబోతునుగాదు ఘనతనెన్నగబోను గినబోను గజిబిజిగానుబోను
అసలెయుండగబోను మిసిమిగా నేరను నసవసాలేటికి వదలబోను
వినబోను నవరుచుల్ కనబోను తినబోను వగవనునగువను తిగులబోను
గీ॥ నావలనసర్వమును జయ్యు నడచుగాని । నేను లేకున్న నేపనిగా నేరదను
చు । కేళిసల్పుఅహంకార పాశిగాడు । భవవి॥ 70

సీ॥ ఆకాశమునగల్గు ఆఖగతత్వము బోయహంకారము అధికమగుచు
జీవులయందుండి జేరియుస్థిరముగా నేను నేవనజేయుహితవుగాను
నేనునాదనకను యేవేళలందైన యుండరు యతులైన యోగులైన
నేబోకయునులేదు యేసుఖమైనను నేబోవువిధము నేనెన్నుకొనరు
గీ॥ నేవిడువలేదు యేదియునిజముగాను । నేనువిడచుటయెట్లోని న్నెరుగు
టెట్లో । తెలిపి తెరదీసిబ్రోవవే దేవదేవ । భవవి॥ 71

సీ॥ నామెన్నటికిగూడ నాశముగాబోదు కాయమువున్నంతకాల ముండు
కాయమువిడచిన కలదో లేదో దాని గమనించగారాదు గడువరాదు
జ్ఞానదూరంబగు గాక జననకారణమగు మాయచే శరణన్నగాని
వనములకేగిన వార్ధులదూరిన నాయనుచు నెయుండు నాదికాదు
గీ॥ నాయనెడువస్తువేదియు నెరుగరాదు । దేహమో లేక జీవుడో
తెలియరారు । విడువగనురాదు దేహమువిడుచుదాక । భవవి॥ 72

సీ॥ కాయమే నాయన కదలు శక్తియు లేదు జీవుడన్నను యిందు జేరితలుకు
జీవుడు లేకున్న చెల్లదు దేహము జీవుడుమేన్లేక జేయలేదు
అలరు రెండిటనన్న అది యేకశబ్దమా అందుచే రెండిట అందబోదు
యిక యొందునను జెందినిలచునుయనిచూడ ముందుకర్మము గను బూని దేహి
గీ॥ కాయమున కేరెగాన ఆకర్మయందె । నిలచు నేననుశబ్దము తలచిచూడ
దేహి దేహములను లేక దేవదేవ । భవవి॥ 73

సీ॥ కర్మబ్రహ్మంబని కాలముయగునని పెద్దలందురు నీకు సుద్దులందు
అట్టిన నీవయ్యు అలరెడు ఆకర్మ నీవెయిత్తువుగాన నిన్నెజెందు
నేను నీవనునది నిలచియున్నట్టిది యెవని చేగల్గెను యెవడునడుపు
చేసినవాడేల చెట్టునునరుకును నీవు జేసిన చెట్టు నీవె నరుక
గీ॥ తగదుయనితప్పదోయగా దాతయెవడు । కర్మచేయించ తొలగించ
కర్తనీవె । యగునుగావున బాపుము అట్టికర్మ । భవవి॥ 74

సీ॥ కర్మదేహంబిట్లు కలుగజేయగనేల నిర్మలుడగు దేహి నేచనేల
దుర్మతియును గూర్చి మర్మమెంచగనేల మనసునిల్పియు జూడమనగనేల
ముందునీలోనుంచి యిందుబాపగనేల అందించలను నీవె అరయనేల
సర్వమున వకబుద్ధి సాధించమననేల ముక్కుచక్కనయుండి మురియనేల
గీ॥ యింత జేసియు కడకును యేది లేక । రమ్మనగనేల నీయందె రక్తి గాను
యుంచుకొనియుండగూడదా యోగివంద్య । భవవి॥ 75

సీ॥ కాపాడవేమిరా కళ్యాణవిగ్రహా! పాపలలోనున్న పరమపురుష
తాపముదీర్చరా వోపికనివ్వరా మాపునేపనకురా పాపలెత్తి
చూపులనిలుపరా లోపముల్ దిద్దరా రూపంబుదీయరా సాధిగాను
మనసునునిల్పరా మర్మంబువిప్పరా మాయ తెరనుదీసి మరుగ జేసి
గీ॥ విమలమైన సుషుమ్నాంతవీధియందు । నింపియుండిన వెలుగుల అండ
జేర్చి । తలపునిలుపుము నీయందెనిలుపుమయ్య । భవవి॥ 76

సీ॥ తెలుపులోపలనిల్పు తెలివిని తెరుగించి తెలివిని తెల్పులో నిలుపుమయ్య
వెలుగులోపలవెల్గు వెలుగుయర్ధముచెప్పి వెలుగులో వెలుగును వెలుగజేయు
కన్నులలోనున్న కళలకల్తలుమాన్పి కళలోను నిష్కళాకళను నిలుపు
వలపులచెలికాని వలపులమలపియు తలపులో వలపుల గుంకగూర్చు
గీ॥ తలచు తలపుల వెలుపల తలుపుదీసి । తలుపులో జేసి తలపుల తలగ
ద్రోసి । తలపునిలుపుము నీయందెనిలుపుమయ్య । భవవి॥ 77

సీ॥ వేదాంతవేద్యమై వేదస్వరూపమై వేదములందక వెలుగుదాని
వేదమూలంబయ్యు వేయిపడగలమధ్య వెలయు వేదికమీద వెలుగుదాని
నీలమేఘముమధ్య లోలతమాడ్కిని మెరయు మెరుపుబోలి మెరయుదాని
అణువులో అణువునై అధికసుందరమునై ఆనందమయమునై అలరుదాని
గీ॥ వెలుగువెలుగులఅన్నిట వెలయుదాని । ఆదిమధ్యాంతశూన్యమై య
లరుదాని । అందజేసి యా ఆనందమందెనిలుపు । భవవి॥ 78

సీ॥ అందమైహృదయారవిందమందిరమధ్య సుందరంబైమునిబృందములచె,
వందనీయంబునై వర్ణనాతీతమై విమలమై శుద్ధమై వేద్యమగుచు
వసుధకాధారమై వైభవాస్పదమునై విష్ణుపథంబునై విధితమగుచు
కుండలినిలయమై మండలాకారమై మార్తాండసదృశమహామూర్తియగుచు
గీ॥ నుండియు అఖండమగుచును నోజ్జయగుచు । పండువెన్నెలబయలునై
దండిదగుచు । నిండివెలిగెడురూపము అండజేర్చు । భవవి॥ 79

సీ॥ అందజేయవె నీదు సుందరపాదముల్ వందితానందగోవింద వరద
అంది అర్చనజేసి ఆనందముగ పాద తీర్థప్రసాదముల్ తీర్చనీయవె
మందిరంబున జేరి పొంకుగా నీరూప మందిపొందియుసుఖమందనీయవె
ముందు జేగియు భక్తి విందు జేయుచు నీవు అందించు శేషములందికొనుచు
గీ॥ మూడువిధుల ప్రసాదముల్ మోదమునను । గుడిచి తృప్తినిబొంది
నిన్గూడి నిరుప । మానమైన ఆనందము బూననీయవె । భవవి॥ 80

సీ॥ అండాండములునీవుపిండాండములునీవు బ్రహ్మాండములునీవు బ్రహ్మనీవు
కాలంబులునునీవు కల్పంబులునునీవు కల్పకోట్లకునైన కదలబోవు
అవతారములుదాల్చి అలరుచునటుగాక యుందువుస్వేచ్ఛగా అందు యిందు
అఖిలంబులోపల అంటియుంటివిమరి అఖిలంబునీలోన అంటియుండె
గీ॥ ఆదివిగదయ్య సముద్రమైఆత్మమయత । సచ్చిదానందమయమగు స
త్ప్రకాశ । మమరసాక్షాత్కరింపవే అమరవినుత । భవవి॥ 81

సీ॥ గుణములచేత నీగుర్తుగారాదు గుణరహితుండవు గుడవునీవు
తర్కవాదనచేత తరచి తెల్యగరాదు సత్తుగావు మరి అసత్తుగావు
భిన్నముగావు అభిన్నమునుగావు భిన్నమభిన్నముయున్నగావు
అవయవంబులు లేవు ఆకృతిరహితుడా అన్నియుండినవాడవున్న మరియు
గీ॥ తెలియ చిదచిద్విలాసవర్తితుడవగుచు । జ్ఞానతర్కంబునను తెల్సి
గాంచదగిన । వాడవగుదువు భూతనివాస శౌరి । భవవి॥ 82

సీ॥ విద్యలవిద్యల వెలసియుంటివి సాక్షివై ద్వంద్వరహితుడవయ్యు మరియు
సదసత్తునుంగావు సావయవము నిరవయవమునుంగాని వైభవుడవు
సకలకార్యంబులు స్థావరజంగమాదులనెల్ల జేసిన తొలి ప్రభుడవు
బలహీనుడవు మరిగలదింతబలమని తెలియశక్యముగానిధీరుడవును
గీ॥ ఆత్మకును కారణతనువులయ్యు వెలుగు । విమలపరమాత్ముడవును అ
భేద్యుడవును । నీవెగదవయ్య మమ్మేలునిర్మలుడవు । భవపి॥ 83

సీ॥ అంతరాత్ముడు కనుల అగుపడుచున్నాడు అభయుడై సుఖబోలివిభవ
ముగను । కన్నులనంటక కదలుచునున్నాడు కంటిలోనీళ్లుంచకంటికివియు
అంటక వెడలెడునట్లుగా నీరైపుడయ్యును కనులయుండ గనుబడెను
జగతికిపూర్వము న చలించకయుండి ఆపరమాత్మనే అవ్యక్తముగ
గీ॥ పుట్టగాజేతుజగమువి మొట్టమొదట । తలంచెతలపును తనలోన తనకు
దానె । ఇట్టియిచ్ఛను కారణమాదియగును । భవపి॥ 84

సీ॥ ఆయిచ్ఛచేగల్గెనవ్యక్తమును దాని యిచ్ఛచేసగుణుడై యీశ్వరుండు
బరగె ఆతనిగర్భమునందు మాయజనించె మాయచేనహమయ్యె మరియు
అహము । పుట్టునగల్గెను పంచతన్మాత్రలు పంచతన్మాత్రలపంచభూత
ములును గాబడె అంతమూలంబునను సర్వ జగములుగల్గెనుఅగణితముగ
గీ॥ బరగెయీరీతిగను ప్రపంచసృష్టి । యిట్టిసృష్టివిధంబుగన్పట్టలేక
మాయగుణముల మగ్నులై మనుజులుండ్రి । భవపి॥ 85

సీ॥ గగనమునను గల్గె కామముక్రోధము భయము మోహములజబరగనైదు
నరములుచర్మము యెముకలుజట్టును మాంసము ఐదుగాబడియెధరణి
వలనను మరిఅగ్నివలననిద్రయు రతి ఆలస్యము దప్పి ఆకలియును
అయిదుజనించెను అప్పుగుణంబున శుక్లము రక్తము చొల్లు చనుట
గీ॥ మూత్రమును ఇట్లు ఐదునుపుట్టె మరియు । వాయువునగల్గె బాకుట
వణకుటయును । కంపమొందుట నిల్గుట కనుట ఐదు । భవపి॥ 86

సీ॥ భూతహంశలుపైకి భూతవిషయములు వివరింతుయికమీద వేరువేర
శబ్దమొక్కటి ఆకసంబునగల్గెను హంకారయుతమునై హుంకరించి
శబ్దము స్పర్శముజనియించెగాడ్పుచే ఘనక్రియాశక్తి అకారమునను
పైరెండురూపముల్బరగె అగ్నిని జ్ఞానశక్తి రకారమై బరగుచుండ
గీ॥ జలమునను శబ్దరూపము స్పర్శ రసము । లగు మకార యిచ్ఛాశక్తు
లందు అవని । గంధముతో ఐదుగల్గె లకారమునను । భవపి॥ 87

సీ॥ పాణిపాదంబులు పాయువుపస్తవు వాక్కులు పుట్టెను వసుధయందు
జలములగల్గెను శబ్దముస్పర్శము రసగంధరూపముల్ రమ్యముగను
గలిగెను అగ్నిచే కన్నులు చెవులును చర్మము నాలుక చెలగి ముక్కు
పవనునిచేబుట్టె ప్రాణ అపాన సమానము వ్యాన వుదానములును
గీ॥ గగనమున మన్సు చిత్తము జ్ఞాత బుద్ధి । యును యహంకారమనునది
యుద్భవించె । అన్ని యిరువదియైదయ్యె ఆత్మతోడ । భవవి॥ 88
సీ॥ అగ్నిభూమియుగల్సి అయ్యెఅహంకార మగ్నిజలంబులులగ్నమైన
చిత్తముపుట్టెను శిఖి ఆత్మయుగల్సి బుద్ధిజనించెనుపొందుగాను
మనసుగల్గెను ఆత్మమారుతంబులుగూడ ఆత్మాంతరిక్షముల్ ఐక్యమైన
జ్ఞాతగల్గెను యిటు భూతములొకటివేరొకట సంగమమైన సుకరముగను
గీ॥ మానసాదిచతుష్టయ మాదిగాక । యెన్నియోఅయ్యె గలసియు
యున్నతముగ । కాయమయ్యెనుతిరుగు నీమాయవలన । భవవి॥ 89
సీ॥ చీము నెత్తురుచొల్లు చెలగింద్రియములతో జీవుడు దేహము జెంది దాన
చీకాకుపడుచుండె చిన్నపెద్దగుచును శాశ్వతంబనుచును చావననుచు
ఆయువుకడయగు అర్థమెరుంగక యెంచును బహువేల ముచ్చటలును
మించిపోషించును మెలగు నిదియదియని దేహమిచ్చినరీతి తెలియబోడు
గీ॥ తెలిసి నీపాదభక్తిని తెలియబోడు । చేనీపూజలెపుడును చేయబోడు
చెలగి నీయందు ఐక్యమై వెలయబోడు । భవవి॥ 90
సీ॥ అవుమ యని దనరు అక్షరంబులుమూడు కళ నాదబిందువుల్ గాను వె
లసె । అవిమూడు లయమైనఓంకారరూపమా అదెపరమాత్మయా అది
యె మరియు । అగును ఆపోజ్యోతి అదితెలుసుకొనుటయె తారకంబనిరెల్ల
తాపసులును । ఏకాక్షరంబగు ఓంకారమునసర్వ వేదములును గల్గె వేద
సార । గీ॥ మదియెఅగు రామతారక మంత్రమున్ను । అదియెయగు ఆ
రహస్యముమది నెరింగి । గొల్చుటయెధర్మమగుమాయగూలుదాన ।భ॥91
సీ॥ లక్ష్మణుండు అకారలక్షణుండాయెను శత్రుఘ్నుదు వుకారసంభవుండు
భరతుడును మకారభగితుండుఅయ్యెను సీతబిందువులగు ఖ్యాతిగాను
అర్ధమాత్రిండగు ఆరామభద్రుడు ఓంకారమను వక్క అక్షరమున
లక్ష్యత్రయములవి లక్షణమైరాము తారక నామ మాత్రమును రామ
గీ॥ విభునికథయునుఅయ్యె ఆవిధినియరిగి । సేవయొనరించినను ముక్తి
సిద్ధమనిరి । వేద వేదాంతవిదులైన విబుధులెల్ల । భవవి॥ 92

సీ॥ మంత్రయోగముచేత మరిలయహఠయోగములనైన నీయొక్క మూల
మైన। ఆదిస్వరూపము అర్థము నొందాక తెలియఁడో అందాక మలినుఁడగుచు
పండితుండైనను బంధముగనునని చెప్పి రార్యులు మరి చేష్టలుడిగి
నేత్రముల కొంతమాత్రముగా మూసి పూని మనోదృష్టి పూర్వకముగ
గీ॥ నిత్యమును నిన్ను సేవించు నీతిపరుఁడు। రాజయోగియు భోగియు
పూజనీయు। డగుచు నెలయును అచలుడై జగమునందు। భవవి॥ 93
సీ॥ కనుల రెండిటి మధ్యకదలెడు పాపల స్థిరమైన తేజముల్ జేర్చి యొకట
లక్ష్యత్రయంబుల లక్షించి చూచిన మానసు చంచలము నుధ్యానియుందు
ఆధారమాదిగా అజునిరంధ్రముదాక వెలుగు వీణాదండ వీధిలోన
కోటిసూర్యులకాంతి సాటియై వెంట్రుకజవరీతిన వెలుంగు స్వప్రకాశ
గీ॥ మైన తేజము నిత్యము మనసుచేత। చూచు మాపుగో చూపుగా చూడ
దోచు। తేజమే నిన్ను యనిరది తెల్సి మునులు। భవవి॥ 94
సీ॥ నాశికాగ్రమునుండి నాలుగారెనిమిది పది పదిరెండుగా బరగుచున్న
అంగుళంబుల దాక అలరెడు స్వర్గము సపాసగు నీలము ము విపాగను బోలు
తేజము మెరుపుగా తెలుపుగా పసుపుగా బయలుగ దోచెడు పంచభూత
తత్వముల మజూషదవరిద వెలిదృష్టి చంద్రసూర్యాగ్నుల చందముగను
గీ॥ మెరుపులగు దాలి తెలుపును మించి అఖిల। వర్ణముల సమంబు సబిందు
వాకృతిగను। గల్గుకళగన మధ్యలక్ష్యము సజెల్లు। భవవి॥ 95
సీ॥ యింద్రియములను ఆయింద్రియ విషయములను గల్గబడు భ్రమలన్నృత
మనుచు। తెలిసియు మిక్కిలి మెలకువతోడను మెలగుచు భ్రమలను మె
లగబోక। దుష్టకార్యములందు తొలగించి బుద్ధిని స్థిరముగా నుంచియు
చేర్చిలోన। చూపుతో ఆత్మను చూచియు తెలియుట అమనస్కమందురు
ఆర్యులెలమి। గీ॥ అట్టిదృష్టిని యొనగూర్చి ఆత్మమయత। సర్వమున సమ
బుద్ధినిసలుపజేసి। సర్వజగముల బ్రోవవే సాధుపోష। భవవి॥ 96
సీ॥ యింద్రియంబుల కెల్ల మేలికయగు మనసు భ్రమలకు మూలమా మనసె
యగును। సకలమౌ భ్రమలను సంభవింపగ జేయు అనుభవింపగ జేయు ఆ
మనస్సె। మనసుచేతనె సర్వభ్రమలు నివర్తించు మనసె జన్మము గూర్చు మా
నవులకు। అట్టిదైన మనసు పట్టియు స్థిరముగా పరమేశ్వరునియందు పదిలము
గను। గీ॥ యుంచుటయె మనసులయమని యెంచబడును। అదియె అమన
స్కమనబడు అదియుగనిన నాశమగు కర్మబంధము ఆశ తెగును। భవవి॥ 97

సీ॥ మనసుమెల్లప్పుడుపరమాత్మలోచేర్చ ప్రారబ్ధకర్మముల్ భంగమగును
మనసుచలించక పరిశుద్ధిగానున్న భక్తి యోగముగల్గు మమతతొలగు
అమనస్కమునుగో యాత్మలో కూటస్థ్యమునుమాని హృదయమందున వెలుంగు
ప్రాణవాయువు యుక్తి బట్టికుంభించియు నాశికాగ్రమునను జేసిచూపు
గీ॥ చూచుటయె అమనస్కమాచూడచూడ। చూపులో నిల్చు తేజము
చూడవచ్చు। సుఖముగనవచ్చు నీయందు చేరగవచ్చు। భవవి॥ 98

సీ॥ తానెవ్వరనియును దరచియు పరమాత్మ తావునెరింగిన తానెలేదు
తాలేకయుండిన తానగుపరమాత్మ దృశ్యములను భ్రాంతితొలగిపోవు
దృశ్యమంతనశించ దృష్టిబ్రహ్మంబగు మెరుకయుగల్గు అతడెనితాను
దృశ్యముగ దనితో చిమర్పునశించు యరుకమరుపులున్న అరయునతడె
గీ॥ మరుపుమెరుకలుమానిన మనసెమనసు। దేహభ్రమలు లేకచూపున నె
రుగు భ్రమలు। అన్నినశియించినప్పుడే అచలమగును। భవవి॥ 99

సీ॥ కనుపడుచున్నట్టి కళలన్నినశియించు యేదేదిచేయునో యిలనుఅట్టి
వెల్ల నశించు నీ విశ్వమున వెలుగు సాకారమైయున్న సకలమున్న
కల్లయౌనని తెల్సి కన్నులలోనున్న అఖిలము నెరిగియు అదియెబ్రహ్మ
జ్యోతియంచునునమ్మి చూచుచుసర్వదా కనుపడుజగమున కల్లతొలగి
గీ॥ భావమునతాను ఆపరమాత్మయనుచు। సుస్థిరుండయ్యెదృశ్యము చూ
డకున్న। మలినుడునుగాడు చూపునుమాత్రమెరుగు। భవవి॥ 100

సీ॥ చూచెడుచూపును చూడంగబడునది రెండువేరగుచుండు రెంటియందు
చూపుబ్రహ్మంబనిచూడగాబడునది మాయయటంచును మదినెరింగి
చూడకన్పడునదే చూపను భ్రమమాని సుస్థిరంబగుఆత్మచూడవలయు
ఆ తురీయాతీతమై తగు ఆత్మనే చూపని తెలిసియు చూడ దోచి
గీ॥ తిరుగబడువస్తుభ్రమమాని మెరుగతోడ। అలరి చూపులో చూపున
నిలపిచూడ। నీవెకన్పడుచుందువు నిఖిలమునను। భవవి॥ 101

సీ॥ మమతలకందదు మాటలతెలియదు చెవియొగ్గివినగను చిక్కబోదు
కనులకుగనరాదు కాదుపోనబోదు వద్దనేయుండును వార్త లెరుగు
నిద్రించున్నను నిలచియుండగబోదు ముక్కులలోనుండినిక్కచూచు
చిత్తముచేతను చింతించగారాదు వచ్చిపోవుచునుండు వదలబోదు
గీ॥ నడకగనరాదు అన్నిట నాణ్యమగును। తావుగనరాదు తెలియగాతర
ముగాదు। లేకపోలేదు వున్నది లేకకాదు। భవవి॥ 102

సీ॥ కర్మయోగము జేసి నిర్మలము గాలేను హఠయోగమున నేనుండలేను
లయయోగ మొనరించు లక్షణం బెరుగను యమనియమాదులు నడుపలేను
కాయము వంచియు ఘనఆసనంబులు సాధించగాలేను సలుపలేను
మనసు చంచలమును మరలించగాలేను మంత్రియంత్రంబుల మహిమ ఎరుగ
గీ॥ వేదశాస్త్రపురాణముల్ విని యెరుంగ। నర్థమెరుగను అపవాదదుర్ధశా
బ్ధి। తేలుచుంటిని నీదిక్కు తెలియకుంటి। భవపి॥ 103

సీ॥ స్వరశాస్త్ర మెరింగి సాధించగాలేను ప్రాణవాయువులను బట్టలేను
భూతహింసయొనర్చు బుద్ధిహీనుండను కులమత్సరమునను గూడియుంటి
అన్నదానము జేసి యన్న డెరుంగను కన్నవారల నతికష్టపెడుదు
నీకు సేవయొనర్చ నిలచి యొప్పెడెరుంగ నీవున్నచో టెరుగ నిన్నెరుంగ
గీ॥ వున్న పద్ధతి పెద్దలు మెన్ని చెప్ప। మన్ననతో విని యెరుగను మమత
యెరుగ। యెన్నటికి నీకు దరిజేరుటన్న నేను భవపి॥ 104

సీ॥ ఓంకారమెరుగ అహంకారమిడున నలంకారమెరుగను లక్ష్యమెరుగ
టంకారమున నుంటి ఝుంకారమెరుగను టక్కుతమాషల డక్కనెరుగ
నిక్కచూచెడు జాని చక్కనే తెలియను నిక్కమెరుంగను జంకబోను
డొక్కలో పామున్నదిక్కు నేయెరుగను పెక్కండ్లు తిరిగేటి కుక్కనెరుగ
గీ॥ పెక్కుకుక్కలలోనుండి చిక్కుపెట్ట। చిక్కియుండితి యెందున లెఖ
గాక। నక్కవాడైన నీయొక్క దిక్కుగనను। భవపి। 105

సీ॥ దృక్కు దృశ్యంబుల దృక్కు నే నెరుగను వక్కడవైయున్న చక్కనెరుగ
దృక్కు నీవనియును తెలిసి నే నెరుగను తొక్క డపడుచున్న దోవలెరుగ
పెక్కురక్కలగూడి పెనగుచుండుటెగాని నొక్కు టెరుంగ పైకెక్కు టెరుగ
ఫక్కలు మాచేటిద్రుక్కు లోనిలచున్న పక్కి నెరుంగను చెక్కు టెరుగ
గీ॥ పెక్కు లేలను నీజ పవక్కటెరుగ। నిన్ను శరణంటి యేదైన నీదెసంటి
అన్ని విధులను లేకుంటి అన్నిటందు। భవపి॥ 106

సీ॥ గుణయుతుండవు నీవు గుణహీనుడను నేను దేవుడవీవు నే దేహినేను
సకలాత్ముడవు నీవు వికలాత్ముడను నేను సత్తుచిత్తులు నీవు చత్తు నేను
మాయకొంగవు నీవు మాయనుండితి నేను పుట్టిచావవు నీవు పుట్టు దేను
అన్నిటంగుదువీవు నన్నె నేయెరుగను ధీరుడవీవు నే దీనమతిని
గీ॥ సేవలందెదవీవు నే సేవజేతు। ముక్తియొసగెదవీవు నేయుక్తి గోనుదు
నీవె నే నాదు నీదయనిల్చియున్న। భవపి॥ 107

సీ॥ సూరిజనాధార సురరాజవందిత శృంగారవిగ్రహ మంగళంబు
అఖిలలోకనివాస ఆత్మస్వరూపక అంగలింగాధార మంగళంబు
హృత్పద్మమధ్యస్థ సత్పాదపంకజ లింగదేహాతీత మంగళంబు
[illegible]గరాచలధీర మార్తాండ శశి నేత్ర సంగభంగారంగ మంగళంబు
గీ॥ భక్తజనపోష చిద్రూప మంగళంబు । భావనాతీత సద్రూప 108
మంగళంబు । మంగళాత్మక నీకిదే మంగళంబు । భవవి॥

సీ॥ వంగోలుసీమను రంగైన మైనముపాటి పురస్థుడ బ్రాహ్మజాతి
వాడ మైనముపాటి వంశస్థుడను శివనారాయణుడనేను నాదుతండ్రి
మాలెకొండార్యుడు మాతల్లి సీతమ్మ అన్న రామామూర్తి యున్నయ
గును । నాతి శ్రీరామమ్మ నాజన్మవిధమిది అసలుకులంబేదొ అర్థమెరుగ
గీ॥ సీసములతోడ నొకమాలకేసి నీకు । మెడను వైచితిదాల్చిది మేటి 109
యనగ । నిల్పుజగతిని నీయందె నిల్పునన్ను । భవవి॥

సంపూర్ణము.